సూర్య
18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025
పేజీలు 8

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ బాలశౌరి

పలు రహదారుల ఏర్పాటుపై వినతి

వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి కేంద్రమంత్రి గడ్కరి

వివరాలు 2లో...



### ఎన్నికల కోడ్ అమల్లో...

# అప్రమత్తంగా ఉండాలి

- ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనియాలి
- నిష్పక్షపాతం, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ ఈ నెల 27న జరుగుతుందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో ఎంసీసీతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్టీ), వీడియో సర్వైలెన్స్ టీమ్స్ (వీఎస్టీ), వీడియో వ్యూయింగ్ టీమ్స్ (వీవీటీ) సమావేశం జరిగింది. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు సరళితో పాటు ఫిర్యాదుల పరిష్కారం, రిపోర్టింగ్ మేనేజ్మెంట్, ఎలక్షన్ సీజర్స్ తదితరాలతో పాటు ఇకపైనా కోడ్ పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో 11 చెక్‌పోస్టుల సిబ్బంది, 24 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 11 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, ఐటీ, 2



2

3 నెలల్లో ఆటోనగర్‌లో

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

ఆటో మొబైల్ అసోసియేషన్స్‌తో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశం

నాయకుడు మంచోడైతే..

# సమాజానికి మంచి



- సభ్యసమాజం తలదించుకునేలా వంశీ ప్రవర్తన
- వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశారు
- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు
- టీడీపీ కక్ష సాధింపులకు పాల్పడే పార్టీ కాదు
- ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగించే పార్టీ
- మంత్రి కొల్లు రవీంద్ర
- అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీది
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ

**గన్నవరం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** నాయకుడు మంచోడైతే సమాజానికి మంచి జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద మహానుభావులు పుట్టిన నేలపై ఈ వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశారన్నారు. గత 10 సంవత్సరాల నుండి గన్నవరంలో మట్టిని అక్రమంగా తరలించారని, మిగతా 2లో

## వల్లభనేని వంశీ అరెస్ట్ సక్రమమే..

సీఎం నారా చంద్రబాబునాయుడు వంశీకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు

వంశీ ఆ ప్రాధాన్యతను మరచి చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపైనే అసభ్యంగా మాట్లాడారు

వంశీ అరెస్ట్‌పై స్పందించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

2 లో

వంశీ లాంటి వారిని శిక్షిస్తేనే..

## సమాజానికి మంచిది

7

ఏపీ ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షార్హులే...

ఎమ్మెల్యే కుమార్ రాజా

7

## విర్రవీగిన వారికి మూల్యం తప్పదు

6

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు

## కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలకు తావులేదు

మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుపై స్పందించిన ఎమ్మెల్యే

3 లో

## బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గ్రీన్‌స్పాట్ ప్రాంతాలుగా తీర్చిదిద్దండి

పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలి

మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించండి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ 7లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఎన్నికల కోడ్ అమల్లో అప్రమత్తంగా ఉండాలి..

ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రత్యేక బృందాలు ప్రతిరోజు జిల్లాస్థాయి నోడల్ అధికారికి నిర్దేశ ఫార్మాట్లలో నివేదికలు పంపించాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులు పైనా త్వరితగతిన క్షేత్రస్థాయి బృందాలు స్పందించాల్సిన అవసరముందన్నారు. చెక్‌పోస్టుల వద్ద ఉండే స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవైపు నియమ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూనే మరోవైపు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, ఎంసీసీ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ బాలశౌరి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం ఢిల్లీలో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని రోడ్ల విషయమై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, జనసేన పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి కలిశారు. నూతనంగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్ట్‌కి అనుసంధానంగా మచిలీపట్నం సౌత్ పోర్ట్ నుండి నేషనల్ హై వే 65కు కలుపుతూ 18.5 కి. మీ మేర 4 వరసల గ్రీన్ ఫీల్డ్ రోడ్ గా అభివృద్ధి పరచవలసి నదిగా కోరడమైనది. అలాగే మంగినపూడి బీచ్ నుండి పోర్ట్ వరకు సుమారు 12 కి. మీ మేర 4 వరసల రహదారిని అభివృద్ధి పరచవలసినదిగా కోరారు. పెడన గుడివాడ హనుమాన్ జంక్షన్ నూజివీడు లక్ష్మీపురం హై వే 216 హెచ్‌లో గుడివాడ మునిసిపల్ పరిధిలో 3.2 కి. మీ దూరం మేర రోడ్ ను నేషనల్ హైవేకి కలప వలసినదిగా ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఈ 216 హెచ్ నేషనల్ హై వే కాకినాడ, మచిలీపట్నం పోర్ట్ లకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, భారతదేశం యొక్క ఆర్థికాభివృద్ధికి తోడ్పడే కృష్ణా గోదావరి బేసిన్‌లోని సహజ వాయువుల నిక్షేపాలను వెలికి తీసే ఓఎన్‌జిఎస్, జిఏఐఎల్, రిలయన్స్ పెట్రోలియం వంటి సంస్థల కార్యకలాపాలకు ఈ రోడ్ ఎంతో ఊతం ఇస్తుందని, ఇటువంటి ప్రధాన మైన రోడ్ గుడివాడ నుండి వెళుతుందని, 3.2 కి.మీ మేర ఈరోడ్‌ను 216 హెచ్‌కి లింక్ చేయవలసినదిగా కోరారు. ఎంపీ స్వయంగా చెప్పిన విషయాలను అర్థం చేసుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకున వలసినదిగా అధికారులను ఆదేశించారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన కేంద్ర మంత్రికి ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు వ్యక్తం చేసారు.

## 3 నెలల్లో ఆటోనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆటోనగర్‌లో ఆటో మొబై ల్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షమంది కార్మికు లకి మారిన టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యం పెం పొందించుకునేందుకు కావాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఆటోనగర్‌లోనే మూడు నెలల్లోనే ఏర్పాటు చేయిస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఆటోనగర్ లో వున్న 32 ఆటో మొబైల్ అసోసియేషన్స్ నాయకు లతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం అయ్యారు. అసోసియేషన్స్ పరంగా డెవలప్ కావటానికి ఏమి కావా లో అడిగి తెలుసుకున్నారు. అలాగే అసోసియేషన్స్ క్లస్ట ర్స్‌గా ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్రప్రభుత్వం అందించే సబ్సిడి వివరాలు తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నుంచి నిడమానురు వరకు ఫ్లైఓవర్ పనులు, అలాగే మెట్రో పనులు ప్రారంభమైన ఆటోనగర్ లోకి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మరో రెండు నెలల్లో జెట్ స్పీడ్ లో అమరావతి పనులు జరగనున్నాయని, ఆ పనులకు ట్రాన్స్ పోర్ట్ చాలా కీలకం..కాబట్టి ఆటో మొబైల్ రంగం ఇందుకు సిద్ధంగా వుండాలన్నారు. ఆటోనగర్ కి వున్న చిన్నచిన్న సమస్యలు కూడా త్వరలోనే ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ఆటో మొబైల్ రంగంలో వున్న అసోసియేషన్స్ లో వున్న నాయకులు క్లస్టర్స్ గా ఏర్పడాలని సూచించారు. క్లస్టర్స్ గా ఏర్పడితే సంబంధిత అధికారులతో మాట్లాడి లోన్ వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.క్లస్టర్స్ ఏర్పాటుకి సంబంధించిన స్థలం విషయంలో కూడా సాయం చేస్తానని తెలిపారు. ఆటోనగర్ సిల్క్ డెవలప్మెంట్ సెంటర్స్ ద్వారా అప్ గ్రేడ్ చెంది, క్లస్టర్ ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చెందితే ఎంతో మందికి ఉపాది కల్పించే అవకాశం వుంటుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో అత్యధిక మంది యువతకి ఉపాధి చూపించటమే తన ధ్యేయమని..ఆటో మొబైల్ రంగానికి రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు వుంది...అందుకు తగ్గట్టుగా ఆటోనగర్ వర్కర్స్ అందరూ టెక్నికల్ గా అప్ గ్రేడ్ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసిసోయేషన్ ప్రెసిడెంట్ నాగమోతు రాజా, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంధం వెంకటేశ్వర్లు (కొండ), ఎఫ్.ఐ.పి ప్రెసిడెంట్ నెల్లి వెంకటేశ్వరరావు, పెయింటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరాచారి, టైర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాబా, టింకరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చమట పూర్ణ, ఐలా కో–ఆప్షన్ సభ్యులు బాహుబలేంద్ర కోటేశ్వరరావు, హెచ్.ఎమ్.సి మినీ ట్రక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అసీఫ్ భాషా, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంపర చిన్నారావు, రెడియేటర్స్ యూనిట్ ప్రెసిడెంట్ షేక్ హిదాయుతుల్లా పాటు పలు అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ అరెస్ట్ సక్రమమే..



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ సక్రమమేనని, వల్లభనేని వంశీ ఒక నేరాన్ని చేసి దాని కప్పిపుచ్చడానికి మరికొన్ని నేరాలకు పాల్పడ్డాడని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల గురువారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు, కేవలం ఆత్మహత్యలే ఉంటాయని రాజకీయ అనుభవజ్ఞులు చెప్పేవారని దానికి వల్లభనేని వంశీ నిదర్శనంగా నిలుస్తున్నారని అన్నారు. గత టీడీపీ హాయంలో ఎమ్మెల్యేగా ఉన్న వల్లభనేని వంశీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో కరెంట్ లైన్లు, విద్యుత్ మోటార్లు ఇలా ఏది అడిగినా వాటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలోని పలు ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రులు అడ్డుచెప్పినా వారిని కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే వంశీ అడిగిన అన్ని ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారని చెప్పారు. అంతేకాకుండా వంశీ అడిగిన అనేక పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశారని చెప్పారు. వైఎస్సార్‌సీపీలోని కి వెళ్ళడానికి వంశీ నిర్ణయించుకున్న తర్వాత నారా చంద్రబాబునాయుడుని అనరాని మాటలు అనడం విని తాను తట్టుకోలేకపోయానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపై అసభ్యంగా వంశీ మాట్లాడిన రోజున తాను కూడా అసెంబ్లీలో ఉన్నానని చెప్పారు. గన్న వరం నియోజకవర్గానికి తాను కూడా ప్రాతినిధ్యం వహించానని, ఆ నియోజ కవర్గం చాలా ప్రశాంతంగా ఉండే ప్రాంతమని చెప్పారు. తెలుగుదేశం పార్టీని, నారా చంద్రబాబునాయుడు కుటుంబం గురించి వంశీ అనరాని మాటలు అన్న రోజు నుంచి ఆయనతో మాట్లాడేందుకు కూడా మనస్సు అంగీకరించలేద న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ను సందర్భంగా అభ్యర్థులను బెదిరించి ఎన్నికల ను ఏకపక్షం చేయడానికి వంశీ తీవ్రంగా ప్రయత్నించాడని, కానీ చాలా ప్రాంతాల్లో ఆయన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదన్నారు. వల్లభనేని వంశీ ఒక నేరాన్ని కప్పుపుచ్చుకోడానికి మరికొన్ని నేరాలకు పాల్పడ్డారని చెప్పారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో పనిచేసే ఉద్యోగి సత్యవర్ధన్‌ను బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకువెళ్ళి భయపెట్టారని యువకుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వంశీని అరెస్ట్ చేశారన్నారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేస్తే పోలీసులు వంశీని అరెస్ట్ చేశారని, తప్పు చేసిన వంశీని అరెస్ట్ చేస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు చేస్తున్న ప్రకటనలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. వల్లభనేని వంశీ టీడీపీలో ఉన్నప్పుడు సక్రమంగానే ఉన్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీలోకి వెళ్ళిన తర్వాత ప్రజల్లో వంశీ ప్రభావం తగ్గిపోయిందని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహానుభావులు ప్రాతినిధ్యం వహించిన గన్నవరం నియోజకవర్గం చాలాప్రశాంతంగా ఉంటుందని, అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం సరికాదన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సొంత బాబాయ్ హత్య సంఘటనలో ఎలాంటి విషయాలు బయటపడ్డాయో, ఆ పార్టీలోని వారు కూడా అదే విధంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బాబాయ్ హత్య సంఘటనలో జగన్‌తోపాటుగా చాలా మంది ఆయన అనుచరుల పై కూడా పోలీస్ కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఇప్పుడు గన్నవరంలో జరిగిన సంఘంటనలో కూడా ఎస్సీ యువకుడి కిడ్నాప్‌కు పాల్పడిన వంశీతో పాటుగా ఆయన అనుచరులు అందరిపైన ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేశారన్నారు. వంశీ అరెస్ట్ అక్రమని చెబుతున్న వైసీపీ నాయకులు గుండెల మీద చెయి వేసుకుని చెప్పాలన్నారు. తన నియోజకవర్గానికి సమీపంలో ఉన్న గన్నవరం నియోజకవర్గంలో కూడా ప్రశాంత వాతావరణం ఉండాలని తాను భావిస్తున్నానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, పేరేపి ఈశ్వర్, కలపాల విక్రమ్ పాల్గొన్నారు.

# నాయకుడు మంచోడైతే.. సమాజానికి మంచి

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ దాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందని వంశీలో ఏం చూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదన్నారు. నేడు జగన్ ప్రతిపక్ష హోదాకు తగడని తిరస్కరించబడ్డాడని వంశీ దుర్మార్గాలకు అంతం పలకాలని కోరారు. చంద్రబాబు హోదా పోగొట్టడానికి రాజీ పడమంటే నేను రాజీ పడలేదు. నాకు క్యారెక్టర్ ముఖ్యమని చెప్పానని జగన్ ఇలాంటి విష సంస్కృతిని ప్రోత్సహిస్తారన్నారు. 2014లో 2019లో పోటీ చేసిన డాక్టర్ రామచంద్ర గానీ, నేను గానీ ఎప్పుడూ బూతులు మాట్లాడలేదు. బుట్టా రామచంద్ర గానీ నేను గానీ పోటీ చేసినప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. తనపై అనేక నిరాధార నిందలు మోపారని గన్నవరంలో 400 మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ గాలికొదిలి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడన్నారు. వైసీపీ లో అవమానాలు మోయలేక తాను పార్టీ మారానన్నారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసేయాలనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడని జగన్ కు రౌడీలంటే ఇష్టమని వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి వంశీని జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నాడన్నారు. వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశాడని విజయవాడ రూరల్ మండలం లో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్ లో లేకుండా చేశారని రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్ లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చి అన్ని కబ్జాలు చేశారన్నారు. బ్రహ్మానంద చెరువు, పోలవరం మట్టిని అమ్ముకున్న పాపం ఊరికే పోదని అది శాపంలా వెంటాడుతుందని వంశీకి నేను పలుమార్లు చెప్పానని పోలవరం మట్టిని తవ్వడం వల్లనే అంబాపురం వద్ద ఇటీవల బుడమేరు పొంగి విజయవాడను ముంచాయన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకుడైన తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్ ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడాడని ఇలా పుంఖాను పుంఖాలుగా అవినీతికి పాల్పడ్డాడన్నారు. పదేళ్లగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారి మీద ప్రభుత్వం విచారణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి ని కోరుతున్నానన్నారు. మాధురి, పాత ఎమ్మార్వో నరసింహులు వీరిద్దరు ట్యాంపరింగ్ చేయని రికార్డులు లేవన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు వంశీ కోసం పనిచేసిన వారి మీద వంశీ అక్రమ కేసులు బనాయించారని నరసయ్య ఇంటిపై దాడి చేసిన మాట వాస్తవం కాదా? రంగబాబు కాళ్లు విరగ్గొట్టిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు ?

### టీడీపీ కక్ష సాధింపులకు పాల్పడే పార్టీ కాదు : మంత్రి కొల్లు రవీంద్ర

జగన్ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి అనేక మంది తప్పుడు కేసులు పెట్టారని గన్నవరం పార్టీ తగలబెట్టిన కేసులో ఫిర్యాదుదారుడయిన సత్యవర్ధన్ ని కిడ్నాప్ చేసి బెదిరించి భయపెట్టి తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించారన్నారు. కిడ్నాప్ వ్యవహారంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై వంశీ ని అరెస్ట్ చేశారని ఏనాటికయినా ప్రజాస్వామ్యమే గెలుస్తుందన్నారు. జగన్ ని నమ్మి తప్పులు చేసిన వారు ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని అధికారం ఉంది కదా అన్ని విర్రవీగితే ఏం జరుగుతుందన్న దానికి వంశీ అరెస్ట్ నిదర్శనమని హెచ్చరించారు. వంశీకి రాజకీయ బిక్ష పెట్టి శాసనసభ్యుడిగా గెలిచేందుకు కారణం తెలుగుదేశం పార్టీ అని కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వంశీ తగలబెట్టించాడని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు చేసిన అక్రమాలు, పాపాలపై విచారణ జరుగుతుందని, చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరన్నారు. రాజకీయ ప్రాధాన్యత కలిగిన కృష్ణా జిల్లాని వైసీపీ నాయకులు భ్రష్టు పట్టించారని ఒక నాయకుడు క్యాసినోవా పెట్టిస్తాడు. నోటికొచ్చినట్లు బండ బూతులు తిడతాడు, ఒక మాజీ మంత్రి తీర ప్రాంతంలో భూములు కొట్టేసాడని, ఇంకో మాజీ మంత్రి తన భార్యనే రేషన్ బియ్యం కేసులో ఇరుక్కునేలా చేసిన దుర్మార్గులు వైసీపీ నేతలన్నారు. దాడులు చేసి, బూతులు తిట్టి జగన్ దగ్గర మెప్పు పొందాలని చుస్తే ఏమవుతుందో చూస్తున్నామని కంప్లైంట్ ఇచ్చిన దళితుడిపై బెదిరింపులకు, దుర్మార్గాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. జగన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా దోచుకున్నారో సొంత బాబాయిని ఏ రకంగా హత్య చేసారో అన్ని బయటికొస్తున్నాయని, విచారణ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కక్ష పూరితంగా చేయాలనుకుంటే మా ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ జైలు లో పెట్టేవాళ్ళమని కూటమి ప్రభుత్వం ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని ప్రజాస్వామ్య బద్ధంగానే ముందుకు వెళుతుందన్నారు. అవినీతి, అరాచకాలకు పాల్పడినవారెవరూ కూడా శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని వైసీపీ నాయకులంటున్నారని, అక్రమ అరెస్టులకు, కక్ష సాధింపులకు వైసీపీ నాయకులకు సాటి ఎవరూ లేరన్నారు.

చంద్రబాబు నాయుడు, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అధికార దుర్వినియోగం చేసిన పార్టీ వైసీపీ పార్టీ అని మండి పడ్డారు. 2023లో గన్నవరం టీడీపీ ఆఫీసులో సమావేశం జరుగుతుంటే వంశీ నాయకత్వంలోని అల్లరి మూకలు పార్టీ ఆఫీసుపై దాడి చేసి కార్లు తగలబెట్టి, కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేస్తే సత్యవర్ధన్ కంప్లైంట్ ఇస్తే నాటి వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. పైగా ధ్వంసం చేసింది తెలుగుదేశం పార్టీ ఆఫీసునయితే, కేసులు పెట్టిందేమో తెలుగుదేశం పార్టీ నాయకులూ, కార్యకర్త లపైన ఇంత కన్నా అన్యాయమేంటని ప్రశ్నించారు. గన్నవరం నియోజకవర్గంలో వంశీ వంశీ దుర్మార్గాలకు అంతే లేదన్నారు. వంశీ హయాంలో గన్నవరంలో 4వేల కోట్ల దోపిడీ జరిగిందని వంశీ చేసిన దుర్మార్గాలు, అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరు చట్టం ముందు సమానమేనని చేసిన తప్పులకు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులని మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. లోకేష్ ప్రజాస్వామ్య పద్దతిలో పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించి నాపై, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట రావులపై తప్పుడు కేసులు పెట్టారని అక్రమ కేసులు పెట్టే సంస్కృతి వైసీపీదే అని దుయ్యబట్టారు.

# కాలువగట్ల సుందరీ కరణతో కాలుష్య నియంత్రణ



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : కాలువగట్ల సుందరీకరణతో ఒకవైపు కాలుష్యాన్ని నియంత్రించటమే కాకుండా కాలువ ఒడ్డున ప్రజలకు ఆహ్లాదకరమైన పార్క్ ఏరియా కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ కెనాల్ బండ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## కాలువ ఒడ్డున ప్రజలకు ఆహ్లాదకరమైన పార్క్ ఏరియా

నగరాన్ని అత్యంత సుందరంగా మార్చేందుకు, కాలుష్య నియంత్రణకు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు బందర్ కాలువ, ఏలూరు కాలువ గట్ల సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురమ్మని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న స్థలాలలో, ఎంతో అందంగా మొక్కలతో నింపటమే కాకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు వాకింగ్ ట్రాక్, సిట్టింగ్ ఏరియా, ప్లే ఐటమ్స్, తో 3.3 కోట్ల రూపాయలతో మూడు కిలోమీటర్ల బందర్ కాలువ గట్లను, 2 కోట్ల రూపాయలతో రెండు కిలోమీటర్ల ఏలూరు కలవగట్లను, 15 వ ఆర్థిక సంఘం నిధులతో సుందరీకరణ పనులు చేపట్టారని తెలిపారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) లతా, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలకు తావులేదు

**మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుపై స్పందించిన ఎమ్మెల్యే**

**గుడివాడలో దుర్మార్గాలు, అవినీతిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశా..**

**గుడివాడ ప్రజల ఎదురుచూపులూ త్వరలో నెరవేరతాయ్**



గుడివాడ, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల ఎదు రుచూపులు నేడు ఫలించాయి దుర్మార్గుడు వంశి అరెస్టు అయ్యాడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుపై ఆయన స్పందించి మాట్లాడారు. చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి మరిన్ని నేరాలు చెయ్యడం వైకాపా వారి మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి దృశ్యాలను ప్రజలందరూ కల్లారా చూశారని, అయినా సిగ్గు లేకుండా సినిమాల్లో మాదిరి బాధితుడిని కిడ్నాప్ చేసి భయభ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. అరాచక వాదులపై పోలీసులు సత్వర చర్యలు తీసుకోవడం అభినందనీయమని, చట్ట ప్రకారంగానే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అన్యాయాలు చేసిన వారిపై ఆధా రాలతోనే పోలీసులు చర్యలు చేపడుతున్నారు. కె కాన్వెన్షన్ లో పంచాయతీ భూములతో పాటు, అమాయకుల భూములు ఆక్రమణకు గురయ్యాయని, గుడివాడలో మట్టి, భూదోపిడీలపై విచారణ కూడా జరుగుతుందన్నారు. గుడివాడ అరాచకాలు, అవినీతిపై త్వరలో చర్యలు ఉంటాయని మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిని ఉద్దేశించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యలు చేసారు.

## గంధం వారి పుష్పాలంకరణ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు మేజర్ న్యూస్ : గంధం వారి పుష్పాలంకరణ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామ వాస్తవ్యులు జనసేన పార్టీ నాయకులు గంధం శివ నాగేశ్వరరావు, మహాలక్ష్మి మనమరాలు చిన్నారి చందన ప్రియ పుష్పాలంకరణ వేడుకలు విజయవాడలో గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు చిన్నారిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయించండి

**కలెక్టరు రైతుసంఘం నేత విజ్ఞప్తి**

చల్లపల్లి, మేజర్ న్యూస్ : రైతుల నుంచీ ధాన్యం కొనుగోలు చేయించాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా కలెక్టర్ డికె. బాలాజీకి విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం వక్కలగడ్డ సచివాలయానికి వచ్చి తిరిగివెళుతున్న కలెక్టర్ బెనర్జీ మాట్లాడారు. టార్గెట్స్ పూర్తయ్యాయని రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు తీసుకోవటంలేదన్నారు. ఇంకా మాసూలు చేయాల్సిన వరి పంటచేలల్లో ఉందన్నారు. సమస్య పరిష్కారానికి కృషిచేయాల్సిందిగా కోరగా, ఈ విషయమై ప్రభుత్వానికి నివేదించామనీ, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ తెలిపారు.



## పమిడిముక్కలలో ఘనంగా కైలే జన్మదిన వేడుకలు

పామర్రు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్: పామర్రు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ జన్మదిన వేడుకలను వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ పమిడిముక్కల మండలంలో ఘనంగా నిర్వహించారు. వీరంకిలాకు ఇరిగేషన్ బంగ్లా ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కోట మణిరాజు, ఎంపీటీసీ సభ్యుడు వీర్ల ఆదిశేషు, ఉపసర్పంచ్ లు యార్లగడ్డ శివ, గంధ్రపు వెంకటేశ్వరావు, షూఖుర్ ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు పాతూరి చంద్రపాల్, తిరుమలశెట్టి బోసు బాబు, అక్కినేని సతీష్, మన్నే కిషోర్, ముళ్ళపూడి నాగార్జున, కొణతం శివరామకృష్ణ, అరిగే శేఖర్, తదితరులు, పెద్ద సంఖ్యలో యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి ఉత్సవాలు



పామర్రు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ : పమిడిముక్కల మండలంలోని కూడేరు గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. పండగ వాతావరణం తో కోలాహలంగా కొనసాగిన ఈ వేడుకలలో మహిళలు నాగేంద్ర స్వామి పుట్ట లో పాలు పోసి మొక్కులు తీర్చుకోగా పురుషులు గురునాథ పొంగలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగానే శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ మూర్తులకు కుంకుమార్చన పురోహితుల వేదమంత్రాల మధ్య, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహంతో నగర సంకీర్తన చేస్తూ గ్రామోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈవేడుకలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్‌గా డాక్టర్ బాణావత్ నియామకం



పామర్రు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్: ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ గా పమిడిముక్కల మండలానికి చెందిన డాక్టర్ బాణావత్ భుజంగ నాయక్ వరుసగా రెండవసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా భుజం నాయక్ మాట్లాడుతూ తనను ఈ పదవిలో నియమించినందుకు ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ రేమల్లె నవభారత్, ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు షర్మిల రెడ్డి, ధనేకల మురళీమోహన్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, మొవ్వా మోహన్ రావు, గొల్లు కృష్ణ, సంజీవరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గెలాక్సీ ఎఫ్06 5జీని విడుదల చేసిన సామ్‌సంగ్




విజయవాడ మేజర్ న్యూస్ : భారత దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎఫ్06 5జీని విడుదల చేసింది. అధిక పనితీరు, శైలి యొక్క పరిపూర్ణ మిశ్రమంతో 5జీ విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి గెలాక్సీ ఎఫ్06 5జీ సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎఫ్06 5జీ దేశంలో టెలికాం ఆపరేటర్లలో 12 5జీ బ్యాండ్‌లకు మద్దతు ఇస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జీ బహామా బ్లూ, లిట్ వైలెట్ రెండు రంగులలో అందుబాటులో ఉంటుంది. ఇది అద్భుతమైన కొత్త కెమెరా డెకోను కలిగి ఉంది. గెలాక్సీ ఎఫ్06 5జీ అధిక-నాణ్యత ఆడియో, విజువల్స్‌తో పాటు హై-స్పీడ్ కనెక్టివిటీతో వేగవంతమైన మొబైల్ గేమింగ్ అనుభవాన్ని అందిస్తుంది. 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో 25 డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది.

## ఏజి అండ్ పి ప్రథమ్, థింక్ గ్యాస్ బ్రాండ్ల విలీనం




విజయవాడ మేజర్ న్యూస్ : ఇండియా ఎనర్జీ వీక్ 2025 వేదికగా ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ, థింక్ గ్యాస్ తమ విలీన బ్రాండ్ సంస్థను ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు చైర్ పర్సన్ డాక్టర్ అనిల్ కుమార్ జైన్, థింక్ గ్యాస్ చైర్మన్ అమితవ సేన్ గుప్తా, థింక్ గ్యాస్ ఎండి, సీఈఓ అభిలేష్ గుప్తా సమక్షంలో విలీన బ్రాండ్ యొక్క కొత్త రూపాన్ని ఆవిష్కరించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ రంగంలో రెండు ప్రముఖ బ్రాండ్లను కలిగి ఉన్న ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ, థింక్ గ్యాస్, ఇప్పుడు కార్యాచరణ సామర్థ్యాలపై ఆధారపడి మార్కెట్ పరిధిని విస్తరించడానికి ఒకే బ్రాండ్.. థింక్ గ్యాస్ కింద పనిచేస్తాయి.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మంది వ్యక్తులకు జరిమానా

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో ది.13-02-2025 వ తేదిన 2వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 15 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 15 మందిలో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.15,000లు చొప్పున మిగిలిన 12 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అఖండ విజయం అందించండి

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రె పాటి**

మచిలీపట్నం మేజర్ న్యూస్ : కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రె పాటి గోపీచంద్ పాల్గొన్నారు. వీరితో బాటు కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు, వి. సుందర్ రామ్ లు గురువారం నగరంలో పలువురు పట్టభద్ర ఓటర్లను కలుసుకుని ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులంతా ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజార్టీతో రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలన్నారు.ఆలపాటి మంచి పరిపాలనా అనుభవం ఉన్న వ్యక్తి అని న్యాయశాఖ, విద్యాశాఖ, ప్రజా సమస్యలతో బాటు అన్ని శాఖల సమస్యలపై పట్టు ఉన్న నాయకుడు ఆలపాటి అని అలాంటి వ్యక్తిని శాసన మండలికి పంపాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథంలో రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే చట్టసభలలో అనుభవం ఉన్న రాజేంద్రప్రసాద్ లాంటి వ్యక్తుల్ని గెలిపించాలని అభ్యర్థించారు.



లక్ష్మణరావుకు మద్దతుగా నిలిచి

## ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల పీడీఎఫ్ శాసనమండలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావుకు పట్టభద్రులు మద్దతుగా నిలిచి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. లక్ష్మణరావుకు మద్దతుగా గుడివాడ పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తూ పలు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లోని పట్టభద్రులకు ప్రచార కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలంటూ బొడ్డు నాగేశ్వరరావు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 కి పైగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రైతు సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రజాస్వామ్య విజయమౌతుందన్నారు. 2007 నుండి ఇప్పటివరకు వివిధ ఎన్నికల్లో గెలిచిన 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మచ్చ లేకుండా పనిచేస్తూ, ప్రజా పోరాటాల ఆకాంక్షలకు అనుగుణంగా వారి పోరాటాల విజయానికి కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఆర్పిపి రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, నాయకులు బి గోవర్ధన రావు, పలువురు ఉపాధ్యాయులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## దేవతామూర్తులను దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పేరంటాల అమ్మ అంకమ్మ తల్లి, చింతయ్య వీరమ్మ తల్లి అమ్మవార్ల దేవస్థానం ద్వాదశ వార్షిక మహోత్సవ వేడుకల్లో గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో దేవతా మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 40 మంది నిరుపేదలకు నిత్యవసరాలు పంపిణీ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాలలోని రెడ్డి మదర్ హెల్ప్ హోం డ్ సొసైటి (అండ్) బేతని చర్చి వారు 40 మంది నిరుపేదలకు నిత్యవసరాలు పంపిణీ చేసినట్లు ఇన్చార్జి పోతన వెంకటకృష్ణారావు గురువారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ శాఖ కార్యాలయావరణంలో నిరుపేదలైన అర్హత కలిగిన, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, హెచ్ఐవి రోగులకు 10 వస్తువులు కలిగిన రేషన్ కిట్టుగా ఎంతోమందికి పంపిణీ చేయటం జరిగిందన్నారు. అలాగే దీనితో పాటుగా, దైవ సేవకులకు హంగర్ ఫండ్, కుట్టు మిషన్ నేర్పి, మిషన్లు, ఇవ్వడం, ఇలా అనేకమైన సేవా కార్యక్రమాలు, మా సంస్థలు నిర్వ హించబడుతున్నాయని, సంస్థల ఇన్చార్జ్, పోతన వెంకటకృష్ణారావు తెలిపారు.

## 15న శ్రీ మల్లికార్జున హై స్కూల్లో ఉచిత వైద్య శిబిరం..

**గన్నవరం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** గన్నవరం శ్రీ మల్లికార్జున హై స్కూల్లో ఈనెల 15వ తేదిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం. ఎన్. మాధవి లత తెలిపారు. గుండె వ్యాధులకు సంబంధించి సీనియర్ వైద్య నిపుణులు రోగులను పరీక్షించి సలహాలు ఇస్తారన్నారు. ఈసీజీ, స్కానింగ్, రక్త పరీక్షలు వంటి సదుపాయాలు కూడా ఉంటాయన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. రోగులు ముందస్తుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. అదేవిధంగా కంటి వైద్య శిబిరం కూడా జరుగుతుందన్నారు. గన్నవరం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక గుడ్లవల్లేరు లోని వి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సేవకురాలైన లక్ష్మీ సుజాత జే ఆర్ టి మాజీ ప్రెసిడెంట్, గుడివాడ ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి, వారి పరిరక్షణకై కళాశాలలో ఉమెన్ గ్రీవియన్స్ రిడ్రెసెల్ కమిటీని ఏర్పాటు చేశామని అందులో సభ్యురాలుగా లక్ష్మీ సుజాతని నియామకం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ సుజాత మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఈ మధ్యకాలంలో అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని, భవిష్యత్తులో అది కొనసాగాలని, కోరుకుంటున్నాను అని తెలిపారు. విద్యార్థినిలు శారీరక సామర్థ్యం తో పాటు మానసిక ధైర్యంతో మెలగాలని తెలిపారు. రేపటి భవిష్యత్తుకు విద్యార్థులు అలవర్చుకున్న క్రమశిక్షణ నేర్చుకున్న పరిజ్ఞానం పునాదిగా నిలబడుతుందని తెలిపారు.

ముఖ్యఅతిథికి మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఉమెన్ గ్రీవియన్స్ రిడ్రెసెల్ కమిటీ చైర్ పర్సన్ కే పరిమళ, అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి.రవిష, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి యల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిధాత్రి. డాక్టర్ వి రజినీ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లు నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు

ఎంవిఐ నారాయణ రాజు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ :** సరుకులు రవాణా చేసే వాహన డ్రైవర్లు భద్రత నియమ నిబంధనలను పాటించాలని అవి పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎన్ వి ఐ నారాయణరాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కెసిపి సిమెంట్ ప్రాంగణంలో కెసిపి సిమెంట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, ఉద్యోగులు తో రోడ్డు భద్రత పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. గురువారం కెసిపి ప్రాంగణంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో జగ్గయ్యపేట మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ నారాయణ రాజు మాట్లాడుతూ నిబంధనలకు మించి అధిక బరువు వాహనాల్లో లోడింగ్ చేయరాదని, మద్యం సేవించి సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని అన్నారు. సుదూర ప్రాంతం ప్రయాణించే డ్రైవర్లు కచ్చితంగా విశ్రాంతి సమయాలను పాటించాలన్నారు. వాహనాలను క్రాస్ చేసేటప్పుడు, టర్నింగులలోను నియమ నిబంధనలను కచ్చితంగా డ్రైవర్లు పాటించాలని అన్నారు. రోడ్లపై ఉండే భద్రత గుర్తులను గమనించి వాహనాలను నడపాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోతే జరిగే ప్రమాదాల్లో డ్రైవర్లకు వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు జరిగే అనర్ధాలను గుర్తించుకోవాలని ఎం వి ఐ నారాయణరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో కెసిపి ప్రతినిధులు జనరల్ మేనేజర్ మైన్స్ బి అనిల్ కుమార్, హ్యూమన్ రిసోర్స్ ఎన్ నాగేంద్ర కుమార్, హెచ్ ఓ డి ట్రాన్స్పోర్ట్ కేఎన్ కృష్ణారెడ్డి, డిప్యూటీ మేనేజర్ ట్రాన్స్పోర్ట్ ఎన్ శ్రీనివాసరావు తదితర కెసిపి ఉద్యోగ ప్రముఖులు సిబ్బంది ట్రాన్స్పోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరిని ప్రేమించు, ఎవ్వరినీ ద్వేషించకు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల నూరాన మసీదులో ప్రపంచ శాంతి స్థాపన కొరకై ఆంధ్ర ప్రదేశ్ పర్యటనలో భాగంగా జిల్లాలో పర్యటిస్తూ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. శాఖ అధికారి సయ్యద్ రసూల్ నియాజ్ మాట్లాడుతూ "ప్రపంచం క్లిష్టమైన పరిస్థితిలో ఉందని ప్రపంచాన్ని శాంతి వైపు నడిపించే కర్తవ్యంగా క్రమం తప్పకుండా దేశంలోనే కాక సర్వ మానవాళిలో శాంతి సౌభ్రాతృత్వాన్ని ఇమిడింప చేయడానికి విద్యావేత్తల, మేధావుల సలహాలు తీసుకొని ప్రపంచ శాంతికై అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, సర్వ ధర్మాలు పరస్పరం గౌరవించుకున్నప్పుడే ప్రపంచంలో శాంతి నెలకొల్పు వచ్చున్నారు. ముహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ అహ్మదియ్య ముస్లిం కమ్యూనిటీని "హజ్రత్ మిర్జా గులాం అహ్మద్," పంజాబు రాష్ట్రం, ఖాదియాన్లో ఇస్లాం స్థాపించిన వ్యవస్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివ సల్లం". శాంతి కొరకు 200 లకు పైగా దేశాల్లో వ్యాపించి ధార్మిక యుద్ధాలకు ముగింపు పలికి, రక్తపాతాన్ని ఆపి, సమానత్వం కొరకు పోరాడుతున్నామన్నారు. "అందరిని ప్రేమించు ఎవ్వరినీ ద్వేషించకు" "అధికారం ఉగ్రవాదం విద్వేశమనే గోడలను నిర్మించగలవే కానీ జన హృదయాలను గెల్చుకోలేవు" అని సందేశం ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం సాహెబ్, ఘంటసాల కమ్యూనిటీ అధ్యక్షులు షేక్ జాకీర్ హుస్సేన్, జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ కార్యాలయానికి పట్టపగలు తాళాలు

నిర్లక్ష్య ధోరణిలో అధికారులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీం పట్నంలో పట్టపగలు ఎంఈఓ కార్యాలయానికి మొత్తం సిబ్బంది తాళాలు వేసి బయటకు వెళ్ళారు. పనివేళల్లో ఒక్కరు కూడా లేకుండా కంప్యూటర్తో పాటు విలువైన వస్తువులు కార్యాలయ సామాగ్రి ఉన్న గది కిటికీ తలుపులు తెరిచి కార్యాలయానికి తాళాలు వేసి పత్తా లేకుండా సిబ్బంది వెళ్లపోవడంపై, వారి నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# భక్తుల కోలాహలం మధ్య ధ్వజస్తంభం, మేధా దక్షిణా మూర్తి విగ్రహం, పాదుకులు ప్రతిష్ట





**అమరావతి మేజర్ న్యూస్ :** ఏక కాలంలో దేవతామూర్తులకు పూజలు, పలు ప్రతిష్టలు నిజాంపేట్ లోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయాల వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తుల కోలాహలం శివనామ స్మరణ, రేణుకా ఎల్లమ్మ తల్లి జయ జయ ధ్వనుల మధ్య ఈ కార్యక్రమాలలో భారీగా పాల్గొన్నారు. అమ్మవారి నల్లరాతి ఏకశిలా గ్రానైట్ ధ్వజస్తంభం యేర్వా రామ భూపాల్ రెడ్డి, చెన్నలక్ష్మి దంపతులు, బొడ్డు బాలి రెడ్డి వనజాత దంపతులు ప్రతిష్ఠించారు. దత్తాత్రేయ స్వామి వారి దత్త పాదుకలు వాకాడ రామకుమార్, అరుణ దంపతులు ప్రతిష్ఠించారు. అలాగే మేధా దక్షిణామూర్తి విగ్రహం వంగలపూడి మురళీమోహన్ తదితరులు దాతలు. వీరు గత మూడు రోజులుగా విశేష పూజలు, గోపూజలు, హోమములు, అభిషేకములు, నవగ్రహాలకు పూజలు నిర్వహించారు.

ఏక కాలంలో ప్రతిష్టలు జరిపేందుకు పండితుల బృందం కృషి

ఈ మూడు కార్యక్రమాలను ఏక కాలంలో నిర్వహించేందుకు శ్రీమాన్ వర్ధపర్తి కామేశ్వర శర్మ (వంశీ) తన బృందంతో అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం 11.21 నిమిషములకు యంత్ర ప్రతిష్టాపన, తదుపరి బలిహరణ, బింబ దర్శనము, మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, అవబృధ, త్రిశూల స్నానం, పండితుల సత్కారము, వేద స్వస్తి, తీర్థ ప్రసాద వితరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీదరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్, దేవాలయం ధర్మకర్తలు ఏనుగుల కృష్ణారెడ్డి, మాధవ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణా రెడ్డి, నరసింహ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి, ఎస్.ఎస్.ఆర్. సోదరి ఆరిమండ్ల అంజనీ దేవి ఈ మూడు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# బంధం, బంధుత్వాల గురించి నేటి తరానికి తెలియజేయాలి

## 14వ డివిజన్‌లో శ్రీలలితా పరమేశ్వరి అమ్మ వార్ల ఏసి కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్





**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** మనుషుల మధ్య బంధాలు, బంధుత్వాలు, ఉమ్మడి కుటుంబంగా ఉండటం వల్ల కలిగే సంతోషాల గురించి నేటి తరానికి మనమందరం తెలియజేయాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ పటమట దర్శిపేటలోని శ్రీలలితా పరమేశ్వరి అమ్మ వార్ల ఏసి కల్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఈ కళ్యాణ మండపం నిర్మాణం మొదలు పెట్టిన దగ్గర నుంచి ప్రారంభోత్సవంలో కూడా మహిళలు ముందంజలో ఉన్నారన్నారు. నిత్యం భజనలు, ప్రార్ధనలు, పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా శక్తి వల్లనే ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఏ.సీ కళ్యాణ మండపం పూర్తి చేసుకోగలిగామని చెప్పారు. ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడమే కాకుండా అందరం ఐక్యంగా ఉంటూ కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలన్నారు. ఇదే విషయాన్ని భవిష్యత్ తరాలకు కూడా తెలియజేయాలన్నారు. ప్రస్తుత తరుణంలో పిల్లలు వారి తల్లి, తండ్రి పేరు చెప్పగలుగుతున్నారే కాని తాత, ముత్తాత, అమ్మమ్మల పేర్లు చెప్పలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. బంధం, బంధుత్వాల గురించి నేటి తరానికి మనమందరం తెలియజేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు. తక్కువ ఖర్చుతో ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించుకునేలా ఈ ఏసి కళ్యాణ మండపాన్ని తీర్చిదిద్దారని నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ ఏసికళ్యాణ మండపం అందంగా చూడముచ్చటగా తీర్చిదిద్దిన మహిళా మణులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. ఆర్ఎస్ఎస్ ఇన్చార్జి భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని దర్శిపేటలో ఘనంగా జరుపుకునే వారమని చెప్పారు. ప్రజలందరికి ఉపయోగ పడేలా ఇలాంటి కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆస్తులతో పాటుగా కుటుంబ విలువలను నేటి తరానికి తెలియజేయాలన్నారు. అమ్మాయితో పాటుగా, అబ్బాయిలకు సమాజంలో ఎలా ఉండాలనే విషయాన్ని నేర్పించాలన్నారు. ఉమ్మడి కుటుంబంగా ఉండటం వల్ల కలిగే సంతోషాలను గురించి నేటి తరానికి తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ చైర్మన్ ఆవుల నాసరయ్య పోతంశెట్టి నాగేశ్వరరావు, ముమ్మనేనిప్రసాద్, చింతల సాంబయ్య, రావి సౌజన్య నర్రా కిషోర్ కతదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు ఆశ్రయాన్ని కల్పించండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా రాఘవయ్య పార్క్, పంజా సెంటర్, ఈ 3 ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలో నైట్ డ్రైవ్ నిర్వహించి నిరాశ్రయులందరికి ఆశ్రయాన్ని కల్పించాలని, వారిని విజయవాడ నగరపాలక సంస్థ వారి నైట్ షెల్టర్ హోమ్స్ కి తరలించాలని, యు సి డి విభాగం సిబ్బంది ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పంజా సెంటర్, ఈ3 ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. నగరాన్ని సుందరంగా ఉంచాలని పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) లత, తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని చల్లని దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## గుడ్లవల్లేరు శ్రీ సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాము







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శ్రీ సత్య దేవుని ఆశీస్సులు, చల్లని దీవెనలు కూటమి ప్రభుత్వం, ప్రజలందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగిన 72వ వార్షిక బ్రహ్మోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ముందుగా పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం ప్రజా శ్రేయస్సు కాంక్షిస్తూ ఎమ్మెల్యే రాము స్వామివారికి ప్రత్యేక పూజలు చేయగా వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని భక్తులతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రెండో అన్నవరంగ ప్రసిద్ధిగాంచిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో వైభవంగా జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ఎంతో వైభవంగా ఉత్సవాలు ముగిశాయన్నారు. మహిమాన్వితమైన శ్రీ సత్య దేవుని దీవెనలతో యావత్ ప్రజానీకం సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మండల టిడిపి నాయకులు వల్లభనేని వెంకటరావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజా, చాపరాల బాలాజీ, పొట్లూరి రవి, పోలవరపు వెంకటరావు, దేవస్థానం చైర్మన్ కొప్పురావూరి రవీంద్ర, సభ్యులు మురాల నరేష్, భలే కల్పన, కోడే శారద, కాగాతం హరికృష్ణ, చిలంకుర్తి వెంకటేశ్వరరావులు, బొర్రా నాగేశ్వరరావు తదితర భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

## చెత్తను రహదారులపై వేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పారిశుధ్య పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా గురువారం ఉదయాన్నే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మచిలీపట్నం నగర పాల సంస్థ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో మూడు స్తంభాల సెంటర్ వద్ద టీ స్టాల్ నిర్వహికులు టీ కప్పులను, పేపర్ ప్లేట్లను రహదారులపై ఎక్కడపడితే అక్కడ వేయటం పట్ల కలెక్టర్ ఆగ్రహ వ్యక్తం చేశారు. శానిటేషన్ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## మానవాళికి మొక్కలే జీవనాధారం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్నకళ్ళే పల్లి గ్రామంలోనీ గ్రామ సచి వాలయం ముందు జిల్లా ఎగ్జిక్యూటివ్ డీకే బాలాజీ గురు వారం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన వాళికి మొక్కలే జీవనాధారం అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మొక్క తన జీవితకాలంలో 50 లక్షల ఆక్సిజన్ అందిస్తుందని ప్రతి ఒక్కరూ వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. అలాగే తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి గ్రీన్ అంబా సిడర్లకు అందిస్తే గ్రామపంచాయతీ సంపద కేంద్రంలో వర్మీ కంపోస్ట్ తయా రుచేసి చేసి మళ్లీ రైతులకు అందించడంతో తద్వారా పంచాయతీకి ఎంతో ఆదాయం వస్తుందని ఆయన గ్రామస్తులకు వివరించారు. సచివాలయ ఉద్యోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వక్కలగడ్డ సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వక్కలగడ్డ సచివాల యాన్ని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ గురు వారం మధ్యాహ్నం సందర్శిం చారు. ఘంటసాల మండలం వేములపల్లి పర్యటన ముగించుకుని తిరిగివెళుతూ వక్కలగడ్డ వచ్చిన ఆయన సచివాలయంలో రీ సర్వే రికార్డులను పరిశీ లించారు. సర్వేయరు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్చార్జి తహసీల్దార్ జి.శ్రీలత, రీ సర్వే డీటీ నీలిమ, సర్వేయర్ పుష్పవల్లి, ఆర్ఎఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వో ప్రతిమ తదితరులున్నారు

## బర్డ్ ఫ్లూ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉన్నాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బర్డ్ ఫ్లూ వ్యాధి అప్రమత్తత నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం సచివాలయంలోని ఆయన చాంబర్ నుండి ఈస్ట్, వెస్ట్, కాకినాడ, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణ, కర్నూలు జిల్లాల కలెక్టర్లు, పశుసంవర్ధ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో బర్డ్ ఫ్లూ పై ఎటువంటి కేసులు నమోదు కాలేదని, జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉన్నామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ గా ఏర్పడి జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫార్ములలో తనిఖీలు నిర్వహించి రైతులకు బయో సెక్యూరిటీ మెజర్స్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పశుసంవర్ధక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పారా మెడికల్ సిబ్బందితో 18 బృందాలుగా రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ గా ఏర్పాటుచేసి ప్రతిరోజు నిర్వహిస్తున్న తనిఖీలపై నివేదికను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సిఎస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఏస్ శర్మిష్ఠ, జిల్లా పశు సంవధక అధికారి ఎన్ నరసిహులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వాలు చేసిన తప్పులే మళ్ళీ మీరు చేయొద్దు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం చేయవద్దని బీజేపీ సీనియర్ నాయకులు భూపతి సుబ్రమణ్యం, ఆర్ఎస్ఎస్ నేత కోలా శ్రీమన్నారాయణ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం చేసిన విధంగానే అడుగులు వేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం జరుగుతున్న విషయం వాస్తవమని, దీనికి వ్యతిరేకంగా హిందూ సంఘాలు గతంలో వలె దేవాలయాలను ఆశ్రద్ధచేయడం, ముల్లాలకు, పాస్టర్ల కు,ఐదు వేలు ఇస్తాం 10,000 ఇస్తాం అని ప్రకటన చేయటం వీటి కోసం హిందూ సంస్థల నుంచి హిందూ దేవాలయాల నుంచి డబ్బు సేకరించి మరీ వారిని హజ్ యాత్రకు, జెరూసలేం యాత్రలకు పంపడం శోచనీయమన్నారు. ఇలాంటి వాటి వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని కేవలం కుంభమేళాకు వెళ్లడానికి ఒక్కొక్క హిందువుకి కనీసం 700+700= 1400 లేని ఎంతో మంది హిందువులు బాధపడుతుంటే వారి కోసం ప్రత్యేక ట్రెయిన్ ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమన్నారు. దేవాలయాలకు సంబంధించి ప్రతి విషయంలో తేడా చూపించటం ఉదాహరణకు కరెంట్ బిల్లు విషయంలో యూనిట్‌కి ఎనిమిది రూపాయలు తొమ్మిది రూపాయలు దేవాలయం నుంచి కడుతుంటే మరి మసీదులకు చర్చిలకు మాత్రం కేవలం 3,4 రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నారని,,ఇలాంటి విషయాలపై కూటమి ప్రభుత్వాన్ని ఆలోచించవలసిన సమయము ఆసన్నమైందని ఇలాంటి విషయాలు చూస్తే ప్రస్తుత ప్రభుత్వము కూడా పైకి చెప్పేది ఒకటి చేసేది ఒకటిలా వున్నదని దేవాలయాల్లో అన్యమయస్తులను వెంటనే తొలగించి,ఆలయాలలో టిక్కెట్లు రద్దుచేసి ఉచిత దర్శనం ఏర్పాటు చేయాలి అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం హిందూ వ్యతిరేక విధానాలను విడనాడకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఐసీడీఎస్ మొవ్వ ప్రాజెక్టు పరిధిలో చల్లపల్లి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతులు గురువారం స్థానిక జడ్పీ హైస్కూల్లో ప్రారంభమయ్యాయి. పోషణ్ భీ... పడాయి భీ కార్యక్రమం గురించి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. పుట్టిన నాటి నుండీ ఆరు సంవత్సరాల వరకు పిల్లలలో మొదడు 85 శాతం అభివృద్ధి జరుగుతుందనీ, ఈ వయసులో పిల్లలకు ప్రేమ, స్నేహపూర్వక వాతావరణంలో పూర్తి సామర్థ్యాలను ఎలా అందించాలనే విషయమై కార్యకర్తలకు వివరించారు. మండల విద్యాశాఖాధికారి పి.వెంకటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించి పలు సూచనలు, సలహాలను అందచేయగా, సూపర్వైజర్లు సిహెచ్.ఆదిలక్ష్మి, జె.విశ్రాంతమ్మలు శిక్షణ ఇచ్చారు.

## పామర్రులో మాజీ ఎమ్మెల్యే కైలే జన్మదిన వేడుకలు



**పామర్రు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలా అనిల్ కుమార్ జన్మదిన వేడుకలను పామర్రు వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు కేక్ కట్ చేసి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో ఆర్డీవో తనిఖీలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారిణీ స్వాతి గురువారం సాయంత్రం చల్లపల్లిలో తనిఖీలు చేపట్టారు. సాధారణ తనిఖీల్లో భాగంగా నడకుదురు రోడ్డులోని పెట్రోల్ బంకును, కోమల ధియేటర్ను, 5వ నెంబరు రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ జి.శ్రీలత, పీడీఎస్ డీటీ శ్రీనివాస్, ఆర్ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వో ఎం. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఆర్ కళాశాలలో బీఎస్సీ ఫిజిక్స్ విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ, మేజర్ న్యూస్:** విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో నిర్వహించిన సెంటిల్లా 6.0లో అక్కినేని నాగేశ్వరరావు కళాశాల బిఎస్సి ఫిజిక్స్ విభాగం విద్యార్థులు క్రియేటివ్ టెంప్లేట్, స్పాట్ ఫోటోగ్రఫీలో ప్రథమ బహుమతి సాధించారు. గెస్ ఇట్, రెప్లికాలో 2వ బహుమతి పొందారు. విద్యార్థులు వై.గీతావాణి, శైలాదేవి, ఆర్.చరణ్ కుమార్, దీపిక, నందేశ్వర్, బి. తనూష, హర్షవర్ధన్, మణికంఠలు ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డా. పీజేఎస్ కుమార్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి కొడాలి అనీల్ కుమార్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కెఎస్ అప్పారావు తదితరులు అభినందించారు.

## గుడివాడలో బుద్ధ పౌర్ణమి వేడుకలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ముబారక్ సెంటర్ సమీపంలోని బౌద్ధ ఆరామం వద్ద బుధవారం రాత్రి బుద్ధ పూర్ణిమ వేడుకలను రాష్ట్రీయ బౌద్ధ మహా సభ సభ్యులు పొంగులేటి జయరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ బుద్ధుడు జన్మించి 2,568 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాఘపౌర్ణమి వేడుకలను బౌద్ధుల సమక్షంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహా సభ కోశాధికారి ఎవిరాజు, కెవెన్ రాజా, తూర్పుడెల్టా కృష్ణా ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) తదితరులు పాల్గొన్నారు. బుద్ధ దేవుని సిద్ధాంతం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని భిక్షవులు పేర్కొన్నారు.

## ఎరువులు పురుగు మందులు సంబంధించి రికార్డులు అన్ని సక్రమంగా ఉండాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎరువులు పురుగు మందులకు సంబంధించిన రికార్డులు అన్ని సక్రమంగా ఉండాలి అని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.మద్దులేటి, వ్యవసాయ అధికారి బిఎస్ సురేష్ లు అన్నారు. వ్యవసాయ డైరెక్టర్ ఢిల్లీ రావు ఆదేశాల మేరకు కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయ సంచారకులు వీఎస్ సురేష్ బాబు అవనిగడ్డ లోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. తనిఖీ లో భాగముగా మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో ధరణి ట్రేడర్స్ లో 24.21 లక్షల రూపాయల విలువ గల పలు రకాల పురుగుమందు లకు సంబంధించి తగిన ధ్రువీకరణ పత్రాలు, బిల్లు పుస్తకాలు, స్టాకు పుస్తకాలు లేనందువలన వీటిని నిలుపుదల చేస్తున్నట్టు చెప్పారు. మండలంలో ఎరువులు, పురుగుమందుల డీలర్లు అందరూ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని లేనియెడల చట్ట ప్రకారము క్రిమి సంహారక చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో సహాయ వ్యవసాయ సంచాలకులు జె ఎస్ జయప్రద, మండల వ్యవసాయ అధికారిని వి సౌరమ్మలు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ను ఖండించిన గౌతమ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ అక్రమ అరెస్టును వైసీపీ అభిమాని బడే గౌతం గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం విలువలేని రాజకీయాలు చేస్తూ వంశీ పై అక్రమ కేసులు బనాయించి, అరెస్ట్ చేసి జైలుకు పంపి వైసీపీ పార్టీ శ్రేణులలో భయాందోళనలు సృష్టించాలని చూస్తున్న ఈ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండిస్తూ, ఇలాంటి అనైతిక కక్షసాధింపు చర్యల ద్వారా సూపర్ సిక్స్ హామీల అమలులో వారి వైఫల్యాన్ని ప్రజల దృష్టి నుండి మళ్లించాలని చూస్తే సహించేది లేదన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పనిచేసే వైసీపీ పార్టీ న్యాయ పోరాటాల ద్వారా ఈ ప్రభుత్వ దుర్మార్గ చర్యలను ఎదుర్కొని తీరుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అవలంబిస్తుందని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పై ఈ ప్రభుత్వం టార్గెట్ చెయ్యటాన్ని గౌతమ్ తీవ్రంగా ఖండించారు.

## కే.ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ప్రచారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణా- గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ బలపరిచిన కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. గురువారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు వెళ్లి ఉద్యోగస్తులను కలిసి ప్రజల కోసం పనిచేసే కె ఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహించారు. లక్ష్మణరావు గెలిపించుకోవడం ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే అవకాశం వస్తుందని, సమస్యల పరిష్కారానికి కృషి చేయగల సత్తా ఒక్క లక్ష్మణరావుకే ఉందని వారు తెలిపారు. సమర్థవంతమైన వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవడం ద్వారా మేలు జరుగుతుందని తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముత్రావు పోలినాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయులు బేతు వెంకటేశ్వరరావు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విర్రవీగిన వారికి మూల్యం తప్పదు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో విర్రవీగిన వాళ్లంతా ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిండు సభలో భువనమ్మపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వల్లభనేని వంశీ, చంద్రబాబును నానా మాటలు అన్న కొడాలి నానీ, పేర్ని నానీల విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయటం సక్రమమే అన్నారు. వంశీ అరెస్ట్ కాగానే పోలోమంటూ బయటకు వచ్చి ఖండిస్తున్న వైసీపీ నాయకుల తీరు సిగ్గుచేటు అన్నారు. వైసీపీ పాలనలో అధికారం అడ్డుపెట్టుకొని వంశీ చేసిన అరాచకాలు అంతులేకుండా పోయిందన్నారు. ఆనాడు తమ గన్నవరం టీడీపీ ఇంచార్జి ఆసుపత్రిలో ఉన్న సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని తగులబెట్టించిన వంశీ ఆ ఘటనలో దాడికి గురైన బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి, ఒక ఎస్సీ డ్రైవరును వేధించిన తీరు నాటి వైసీపీ పాలకుల వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కక్ష్యసాధింపు వైఖరి ఉంటే అధికారంలోకి వచ్చిన మొదటి వారంలోనే ఇలాంటి వాళ్లను అరెస్ట్ చేయించేవారన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటున్న క్రమంలో వైసీపీ నాయకులు ఇప్పటికైనా చట్టాన్ని గౌరవించకపోతే మరింత ప్రజా వ్యతిరేకత కూడగట్టుకోవడం ఖాయమన్నారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ వాణిజ్య విభాగం నియోజకవర్గ నాయకులు ఘంటసాల రాజమోహన రావు (కన్నయ్య), కూటమి నాయకులు యలవర్తి చిన్నా, భోగిరెడ్డి బుజ్జిబాబు, కొండవీటి పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షార్హులే...

**వల్లభనేని వంశీ అరెస్టుతో రాష్ట్రంలో పండుగ వాతావరణం**

**ఎమ్మెల్యే కుమార్ రాజా**



**పామర్రు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ :** చట్టం ముందు అందరూ సమానమేనని తప్పు చేసిన ఎంతటి వారినైనా చట్టం ఎన్నటికి విడిచిపెట్టదనే విషయాన్ని మరోసారి రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకునే రోజని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తప్పు చేసిన వ్యక్తి ఎవరైనా ఏదో ఒక రోజు న్యాయస్థానం ముందు సమాధానం చెప్పాల్సిందేనని ,తప్పనిసరిగా శిక్షించబడతారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. చట్టం ఎవరికి చట్టం కాదని, తప్పు చేసిన వారు కొంచెం ఆలస్యంగానైనా శిక్షింపబడతారనే విషయం గన్నవరం మాజీ శాసనసభ్యుడు వల్లభనేని వంశీ మోహన్ విషయంలో ఈరోజు నిజమైందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అరాచకాలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు చేసి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలకు నిద్ర లేకుండా చేసిన వ్యక్తి వల్లభనేని వంశీ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులను కించపరిచి, అవమానించి సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ప్రవర్తించిన అతని తీరును గర్హించిన వారు నేడు పండుగ చేసుకునే రోజు అని ఆయన వ్యాఖ్యానించారు. దుర్మార్గుడు, బుద్ధిలేని వ్యక్తి, ఏమాత్రం విచక్షణ, సిగ్గు, లజ్జ, మానవత్వం లేకుండా నరం లేని నాలుకతో మాట్లాడిన ఇటువంటి వ్యక్తికి శిక్ష పడాలని ప్రజలందరూ కోరుకున్నారన్నారు. నాలుగు రోజులు ఆలస్యమైనా ప్రజాస్వామ్య బద్ధంగా అతన్ని అరెస్టు చేసిన విధానం రాష్ట్రంలో ప్రజలందరికీ సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజాస్వామ్యం ఎంతగానో గౌరవింపబడుతుందనే విషయం వంశీ అరెస్ట్ ద్వారా ప్రజలందరికీ అర్థమైందన్నారు. వంశీని అరెస్టు చేసిన విధానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలకు సేవ చేసే ప్రజాప్రతినిధిగా, శాసనసభ్యునిగా పోలీసులకు అభినందనలు తెలుపుతున్నానని కుమార్ రాజా పేర్కొన్నారు.

# బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గ్రీన్ స్పాట్ ప్రాంతాలుగా తీర్చిదిద్దండి

**పారిశుధ్య నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలి**

**మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించండి**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. ఉయ్యూరు మండలంలోని కాటూరు, కడవక కొల్లు, కలవపాముల,గండిగుంట గ్రామాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న శానిటేషన్ ప్రక్రియ ను గురువారం ఉదయం 6 గంటలకే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తడి పొడి చెత్త సేకరణ పనితీరును స్వయంగా పరిశీలించారు. డోర్ టు డోర్ తడి పొడి చెత్త సేకరణ సరిగ్గా జరగకపోవడం పట్ల కలవపాముల పంచాయతీ సెక్రెటరీ సాయిబాబాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిసరాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని గ్రామ, పట్టణ మున్సిపాలిటీలు,నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రత్యేక కార్యాచరణ,నిరంతర పర్యవేక్షణతో నిత్యం చెత్త పేరుకుపోయే బ్లాక్ స్పాట్లను గుర్తించి పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. శానిటేషన్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు సైడ్ కాలువలను, చెత్తకుప్పలను శుభ్రం చేయాలన్నారు. పంచాయతీలలో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించకపోతే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని అన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయడం నిర్వహించాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై శానిటేషన్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూమిలోకి సులువుగా ఇంకిపోయే కాయగూరలు, ఆకుకూరల వ్యర్ధాలు, కుళ్ళిన పండ్లు,రాత్రి మిగిలిన అన్నం తడి చెత్తగాను, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ బాటిల్స్, బ్లేడ్లు, గాజు ఉత్పత్తులు, రబ్బరు, మెటల్, ఫుడ్ ప్యాకేజింగ్ మెటీరియల్, కాటన్ బ్యాండేజ్ లు, శానిటరీ వ్యర్థాలను పొడి చెత్తగాను గుర్తించి విడివిడిగా తడి పొడి డస్ట్ బిన్ లో వేసే విధంగా ప్రజలకు పారిశుధ్య కార్మికులు అవగాహన కల్పించాలన్నారు. సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు స్థానికంగా ఉండే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రానికి తరలించి కంపోస్ట్ ఎరువుగా మార్చడం వల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు బాధ్యత తీసుకోండి. పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణకు నియమించిన మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీ తో సమావేశాలు నిర్వహించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల పరిధిలో శానిటేషన్ ప్రక్రియను ఉదయాన్నే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలలో కలెక్టర్ తో పాటు ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జీఎస్ వి శేషగిరిరావు, తహసిల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

# ఈ వాలెంటైన్స్ సీజన్లో ప్లాటినంతో ప్రేమను వేడుక చేసుకోండి







**విజయవాడ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** ప్రేమ నెల వచ్చేసింది. లోతైన, నిజమైన, శాశ్వతమైన సంబంధాలను వేడుక చేసుకోడానికి మనల్ని ఆహ్వానిస్తోంది. సందేహాన్ని అధిగమించే ప్రేమను గౌరవించే సమయం ఇది. 'ఇది అలా ఉంటుందా?' అనే అనిశ్చితి నుండి 'ఇదే' అనే ఉత్సాహానికి మారుతుంది. ఇది నిలిచి ఉన్న నవ్వులో, హాయిగా ఉండే నిశ్శబ్దాలలో, ఆ వ్యక్తిని మీరు కనుగొన్నారని తెలుసుకోవడంలో ఉన్న నిశ్చయంలో కనిపిస్తుంది. కలిసి గడిపిన క్షణాలు జీవితాంతం ప్రణాళికలుగా పరిణామం చెందినప్పుడు, మీరు శాశ్వతమైన, విలువైన, అరుదైన ప్రేమను కనుగొన్నారని మీకు తెలుస్తుంది. ఈ నెలలో, మీరు ప్రేమను దాని నిజమైన, అరుదైన రూపంలో వేడుక చేసుకుంటున్నప్పుడు, దానిని చిరస్మరణీయంగా చేయండి. ప్రేమ సారాంశాన్ని సంగ్రహించడానికి అర్హమైన ఏకైక లోహం #SealItWith Platinumతో దాన్ని అనుబంధించండి. 95% స్వచ్ఛమైన, అసాధారణ అరుదైన ప్లాటినం నుండి రూపొందించబడింది. ప్లాటినం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ఎంపిక చేసిన ప్రదేశాలలో మాత్రమే లభిస్తుంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అరుదైనది – ప్లాటినం లవ్ బ్యాండ్లు కేవలం ఆభరణాలు కాదుబీ అవి ప్రేమకు పరిపూర్ణ చిహ్నం.. ఒక విశిష్ట ప్రేమ!.

ఈ వాలెంటైన్స్ డే, ప్రేమ మాట్లాడే రోజు, #SealItWith Platinum. ఈ ప్రత్యేక సందర్భాన్ని వేడుక చేసుకోవడానికి ప్లాటినం లవ్ బ్యాండ్ల శ్రేణి నుండి ఎంచుకోండి. పీజీఐ ఇండియా ద్వారా ప్లాటినం లవ్ బ్యాండ్లు దేశంలోని ప్రముఖ ఆభరణాల రిటైల్ దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి,

మరిన్ని వివరాల కోసం సందర్శించండి: https://platinumdaysoflove.com/



## ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా పరిశీలన

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఓటర్ల జాబితా గ్రామాల వారీ విభజన ప్రక్రియ వేగవంతం చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచనల మేరకు గురువారం కూటమి నాయకులు జాబితాలను పరిశీలించి గ్రామాల వారీ జాబితాలు తయారు చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ వాణిజ్య విభాగం నియోజకవర్గ నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ్ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, కూనపరెడ్డి చంద్రశేఖరరావు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ ఆశీస్సులు తీసుకున్న కైలే



**పామర్రు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ :** పామర్రు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ తల్లిదండ్రులతో కలిసి పుట్టినరోజు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులను తీసుకున్నారు.

## వంశీ లాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిది



**నందిగామ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** వంశీ అరెస్ట్ అంశంపై ఏపీ ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వంశీ మనిషి కాదని, ఆయన ఒక మృగమని అన్నారు. వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని... ఇక్కడ కాబట్టి బతికిపోయాడని చెప్పారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే వ్యక్తి వంశీ అని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసేందుకు వెళ్లిన సమయంలో కూడా వంశీ డ్రామాలు ఆడాడని... డ్రెస్ మార్చుకుంటానని లోపలకు వెళ్లి ఫోన్లు చేసి, అల్లర్లకు పాల్పడాలని అనుచరులకు చెప్పాడని తంగిరాల సౌమ్య మండిపడ్డారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేశారని, కార్లు తగులబెట్టారని, మనుషులను చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. కేసు పెట్టిన కంప్యూటర్ ఆపరేటర్ ని భయపెట్టాడని చెప్పారు. వంశీ బతుకు ఇప్పుడు బయటపడిందని అన్నారు. ఇలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదని అన్నారు.

## ఆలపాటి గెలుపుకై టీడీపీ నేతల ప్రచారం



**నందిగామ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కూటమి నేతలు, ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల చైర్మన్ గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు తో కలిసి నందిగామ పట్టణంలోని పలు విద్యాసంస్థలను సందర్శించి ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. తనను అఖండ మెజారిటీతో గెలిపించగలరని ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఓటును పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్‌కి పునర్వైభవం తీసుకువచ్చేందుకు కలిసి కృషి చేద్దాం

**ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలతో ఎంపీ కేశినేని చిన్ని సమావేశం**



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆటోనగర్‌లోని ఆటో మొబైల్ ఇండస్ట్రీకి పూర్వవై భవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీ అసోసియేషన్ సభ్యులతో గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం సమావేశం అయ్యారు. ఆటోనగర్‌లోని ఆటో మొబైల్ రంగంలో ఉపాది పొందుతున్న లక్షమంది వర్కర్స్ మారిన టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యపరంగా అప్ గ్రేడ్ చేయాలంటే ఏలాంటి వసతులు, సదు పాయాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. అలాగే యువతకు ఉద్యోగావకాశాలు, ఆటోమొబైల్ రంగం లో వ్యాపార అవకాశాలు అబివృద్ధి చెందటానికి పారిశ్రామిక వేత్తల నుంచి సూచనలు తీసుకున్నారు. ఆటోమొబైల్ ఇండస్ట్రీయల్‌లో మారిన సాంకేతికతను అందిపుచ్చుకుని అప్ గ్రేడ్ అయ్యేందుకు ఆటోనగర్ లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చెప్పిస్తానన్నారు. ఆటోనగర్ పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కలిసి పనిచేద్దామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో యువతకు లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీ అసోసియేషన్ సహకారం అందించాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ సమావేశంలో ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవ ప్రెసిండెంట్ బాయన వెంకట రావు, ప్రెసిడెంట్ దోనేపూడి దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎమ్.ఎస్.దుర్గా ప్రసాద్, మాజీ ప్రెసిడెంట్ డాక్టర్.దాసరి రామకృష్ణ, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమేష్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ సెక్రటరీ టి.నాగేశ్వరరావు, మాజీ ఐలా ప్రెసిడెంట్ సుంకర దుర్గా ప్రసాద్, జె.ఆర్.డి టాటా ఇండస్ట్రీస్ ఎస్టేట్ సోసైటీ చైర్మన్ వినోద్ బాబు, ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ మాజీ జనరల్ సెక్రటరీ ఎమ్.వి.వి. సత్యనారాయణ, ఎ.పి. ఎమ్.ఎస్.ఎమ్.ఈ మాజీ జనరల్ సెక్రటరీ గద్దె సాంబశివరావు, జె.ఆర్.డి టాటా ఇండస్ట్రీస్ ఎస్టేట్ ఐలా సోసైటీ సెక్రటరీ తాడిశెట్టి శ్రీనివాసరావు, వేమూరి సామ్రాట్ కుమార్‌లతో పాటు ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ డీకే బాలాజీ పేర్కొన్నారు. మండల పరిధిలోని వేములపల్లి గ్రామంలో రీ సర్వే జరుగుతున్న సందర్భంగా పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ గురువారం వేములపల్లికి రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వేయర్ మండల సర్వేయర్ గ్రామ సర్వేలను పిలిచి ఈ గ్రామాలలో ఎంత మేర రీ సర్వే అయిందని, ఇంకా ఎంత మిగిలిందని దాన్లో ఎంత మంది రైతులు ముడేషన్ అప్లై చేసుకున్నారు, దానికి అధికారులు ఆన్లైన్లో అప్లై చేసి రైతులకు ఎంతవరకు ఇచ్చారని మండల గ్రామ సర్వేలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలను మ్యాప్ ద్వారా కలెక్టర్కు ఇంత వరకు ఎంత భూమి రీసర్వే అయిందని ఇంకా ఎంత మిగిలి ఉన్నదని మొత్తం వివరాలను మండల సర్వేయర్ చూపించారు. అనంతరం వేములపల్లిలోని రీ సర్వే ఎలా చేస్తున్నారని పొలంలోకి వెళ్లి స్వయంగా మ్యాప్ ద్వారా రీ సర్వే ఎలా చేస్తున్నారని ఆయన సర్వేలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు తహసిల్దార్ బి విజయ ప్రసాద్, ఎంపీడీవో డి సుబ్బారావు సచివాలయ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా యన్ని అబ్రాడ్ ప్రారంభోత్సవం

**యువత సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యేలు గద్దె, వసంత**





**విజయవాడ రూరల్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో ప్రప్రథమంగా యువత కోసం యన్ని అబ్రాడ్ గురువారం బెంజ్ సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహం పక్కన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి వివేక్ ధార, సీఈవో కోవెలమూడి శివ కృష్ణ, కోవెలముడి హరికృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ అన్ని అబ్రాడ్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు అందుబాటులో కోసం విజయవాడలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతంలో లాగా హైదరాబాద్, బెంగళూరు మరి కొన్ని పట్టణ ప్రాంతాలలో అబ్రాడ్ అవకాశం మాత్రమే ఉండేది. నేటి యువతకు అందుబాటు ధరలలో నమ్మకమైన సేవలు కల్పిస్తున్నట్లు దీనిని విజయవాడ పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న శాసనసభ్యులు గద్దె రామ్మోహన్రావు, వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా), కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, జిల్లాలోని వివిధ శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, టిడిపి రాష్ట్ర నాయకులు, పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రస్తుతానికి హైదరాబాదులో రెండు బ్రాంచ్ లు ఉన్న మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో విజయవాడలో మరికొన్ని రోజుల లో గుంటూరు, విశాఖపట్నంలో ఈ బ్రాంచీలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టడం ఆంధ్ర అభివృద్ధిలో ఒక భాగమని ఎమ్మెల్యేలు అన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల్లో పోషన్ బి, పడాయి బి అనే అంశంపై తరగతులు 13, 14,15 వ తేదీల్లో మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సూపర్వైజర్స్ పి శివకుమారి వెంకట కుమారి తెలిపారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్‌లో జాతీయస్థాయిలో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ







**విజయవాడ, మేజర్ న్యూస్ :** జెఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో విజయవాడ ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలోనూ రుశాతం పర్సంటైల్ సాధించారని ఆకాష్ ఇన్స్టిట్యూట్ స్టేట్ హెడ్ జె.ఆర్.వి.ఎస్.ఎస్. మూర్తి తెలిపారు. బెంజి సర్కిల్ వద్ద గల ఆకాష్ ఇన్స్టిట్యూట్‌లో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థుల అభినందన సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతి ఏటా జెఈఈ మెయిన్స్‌లో అత్యధిక ఫలితాలు సాధిస్తున్నారన్నారు. వై.మధుసూదన రెడ్డి, 99.89, ఎస్.వంశీ కృష్ణ 99.89, కొత్తపల్లి నిఖిల్ సాయి 99.59, ఉజ్వల్ బాపన్న దొరపదాల 99.56, నిదీష్ యామినేని 99.54 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. తమ వద్ద అనుభవజ్ఞులైన అధ్యాపకులు వల్లనే మంచి ఫలితాలను అందిస్తున్నామన్నారు. ఐఐటి, జెఈఈలో విద్యార్థులను జాతీయస్థాయిలో ప్రతిభ సాధించేందుకు గాను విజయవాడ నగరంలో ప్రత్యేకంగా క్యాంపస్‌ను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇన్స్టిట్యూట్ విజయవాడ, గుంటూరు అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్.వి.ఎస్. నరేష్, అకడమిక్ డైరెక్టర్ జితేంద్ర శర్మ,సెంటర్‌హెడ్ మహేంద్ర పాల్గొన్నారు.

# శ్రీల ప్రభుపాదులకు మహా కుంభమేళాలో 'విశ్వగురు' బిరుదు ప్రదానం




**విజయవాడ మేజర్ న్యూస్ :** అఖారాలు సమష్టిగా భారతదేశపు అత్యుత్తమ సాంస్కృతిక రాయబారికి చరిత్రలో మొదటిసారిగా, ఏకైక బిరుదును ప్రదానం చేశారు.మహా కుంభమేళా శుభ సందర్భంగా ఇస్కాన్, ప్రపంచవ్యాప్త హరే కృష్ణ ఉద్యమ వ్యవస్థాపక-ఆచార్యులు శ్రీమద్ ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాదులకు అఖిల భారతీయ అఖారా పరిషద్ చేత విశ్వగురు బిరుదు ప్రదానం చేయబడింది. అఖారా పరిషద్ అధ్యక్షులు హెచ్.హెచ్ మహంత్ రవీంద్ర పూరి జీ మహారాజ్, నిరంజని అఖారా ఆచార్య మహామండలేశ్వర్ స్వామి కైలాశానంద గిరి జీ మహారాజ్, అవాహన్ అఖారా ఆచార్య మహామండలేశ్వర్ అవధూత్ అరుణ్ గిరి జీ మహారాజ్, వివిధ అఖారాల నుండి ఇతర మహామండలేశ్వరులు, కార్యదర్శులు, వరిష్ఠ సాధువులు, వేలాది భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ హరే కృష్ణ ఉద్యమ చైర్మన్, మెంటర్, ఇస్కాన్ బెంగళూరు అధ్యక్షులు మధు పండిత దాస, ప్రపంచ హరే కృష్ణ ఉద్యమ ఉపాధ్యక్షులు, సహ మెంటర్, ఇస్కాన్ బెంగళూరు సీనియర్ ఉపాధ్యక్షులు చంచలపతి దాస కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీల ప్రభుపాదుల విగ్రహానికి విస్తృత అభిషేకం, పుష్ప వృష్టి భవ్యమైన ఆరతి, శుభ పరికరాలతో పాటు పవిత్ర మంత్రాలు అర్పించబడ్డాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధు పండిత దాస ఇలా అన్నారు. నిత్యానంద త్రయోదశి శుభ సందర్భంగా మహా కుంభమేళా దివ్య వాతావరణంలో మా ఆచార్యులు శ్రీల ప్రభుపాదులకు విశ్వగురు బిరుదు లభించడం నాకు, మొత్తం ఇస్కాన్ సమాజానికి అపారమైన ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించింది. భారతదేశ తీరాలకు అవతల సనాతన ధర్మాన్ని, మన శాశ్వత ప్రాచీన జ్ఞానాన్ని, భారతీయ సంస్కృతి, జీవన విధానాన్ని ప్రజలు స్వీకరించేలా చేసినందుకు శ్రీల ప్రభుపాదులు గుర్తింపు పొంది గౌరవించబడటం మాకు గర్వకారణం. శ్రీ కృష్ణుని సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఆయన చేసిన అగ్రగామి ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని మార్చాబడ్డారని తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999